మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# గవర్నర్ పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు : కలెక్టర్

**వనపర్తి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంగళవారం వనపర్తి జిల్లాలో పర్యటించి ఐడిఒసి సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రముఖ కవులు, కళాకారులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు.ఇందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర గవర్నర్ మంగళవారం మధ్యాహ్నం 4.00 గంటలకు వనపర్తి పట్టణంలోని ఐడిఒసి చేరుకొని పోలీస్ గౌరవ వందనం స్వీకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, అభివృద్ధి పథకాల పై రూపొందించిన స్టాళ్ల సందర్శన, మొక్కలు నాటే కార్యక్రమం, ఫోటో సెషన్‌లో పాల్గొననున్నందున అందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. వనపర్తి జిల్లా నుండి రాష్ట్ర , జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన ప్రముఖ కవులు, కళాకారులతో గవర్నర్ పరిచయ కార్యక్రమం ఉన్నందున కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆర్డీఓ సుబ్రమణ్యం ను ఆదేశించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, కలెక్టరేట్ ఎ. ఒ భాను ప్రకాష్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



సమీకృత భవనంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




మాట్లాడుతున్న మంత్రి మహ్మద్ అజారుద్దీన్

## ఐపీఎల్ వేదికగా
# అభివృద్ధి చేస్తాం

- మహబూబ్‌నగర్ క్రికెట్ స్టేడియం రూపురేఖలు మార్చేస్తాం
- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- అంతర్ జిల్లాల టీ20 టోర్నమెంట్ ప్రారంభం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్22,ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ క్రికెట్ గ్రౌండ్‌ను ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లకు అనువుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన అంతర్ జిల్లా టీ20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో – మిగతా4లో..




ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

# గ్రామాల అభివృద్ధికై సమన్వయంతో పనిచేద్దాం

**సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబరు 22 ప్రభాతవార్త :**గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి గ్రామ అభివృద్ధికి పాటు పడాలని వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తగా కొలువుదీరిన సొలిపురం గ్రామపాలకవర్గం సర్పంచ్ టి.సింధుజ శేఖర్‌రెడ్డి,ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిశాయని గెలిచిన ఓడిన గ్రామంలో అందరు సమానమేనని పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి కొత్త పాలకవర్గం కృషిచేయాలని అన్నారు. ప్రతి గ్రామసర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరూ గ్రామాభివృద్ధి కోసం పెద్ద జీతగాడిలా పనిచేసే అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. నెల రోజుల్లో గ్రామాలలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరించి గ్రామాలను అద్దంలో తీర్చిదిద్దాలని సర్పంచ్లకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఖిల్లా ఘణపురం మండలం లోని రోడ్డుమీద తండా, ఖిల్లా ఘణపురం సోలిపురం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల, ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాలకు కావలసిన నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తుందని పెద్ద ఎత్తున అవసరమయ్యే పనులకు ఎమ్మెల్యే నిధుల నుంచి, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధుల నుంచి నిధులు రాబట్టి అభివృద్ధి చేసుకుందామని సర్పంచులు గ్రామాలలో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గొర్రెల కాపరుల సంక్షేమానికి
# కట్టుబడి ఉన్నాం



మాట్లాడుతున్న రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్య,డైరీ అభివృద్ధి,యువజన,క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

- రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్య, డైరీ అభివృద్ధి,యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- గొర్రెలు-మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ
- పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్,మహమ్మద్ అజహరుద్దీన్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్22,ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మండలం అప్పనపల్లి గ్రామంలో సోమవారం రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,మంత్రులు పొన్నం ప్రభాకర్,మహమ్మద్ అజహరుద్దీన్‌లతో కలిసి గొర్రెలు-మేకలకు, నట్టల నివారణ (డీవార్మింగ్) మందులు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ గొర్రెల కాపరుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతిసారి, సంవత్సరానికి రెండు సార్లు చేపట్టే నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా, ఈ సారి కూడా ప్రభుత్వం రూ.4.5 కోట్లతో నట్టల నివారణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి అన్నారు. గొర్రెలు, మేకలు వ్యాధుల కారణంగా మృతిచెందినప్పుడు కాపరులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కొత్త బీమా పథకాలను తీసుకువస్తోందని మంత్రి తెలిపారు. పశుపోషణే అనేక కుటుంబాలకు ప్రధాన జీవనాధారం కావడంతో, వాటి రక్షణకు ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందన్నారు. కుక్కల దాడుల నుంచి గొర్రెలు, మేకలను కాపాడేందుకు ప్రభుత్వం తేలికపాటి బలమైన నెట్‌లను కాపరులకు అందజేస్తోందని తెలిపారు. ఇవి ఉపయోగించడానికి సులభంగా ఉండటంతో పాటు రాత్రి సమయంలో కూడా పశువులకు మెరుగైన రక్షణ కల్పిస్తాయని వివరించారు. అలాగే, గొర్రెల కాపరుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ప్రభుత్వం కాపరి మరణ బీమా పథకాన్ని మరింత బలోపేతం చేస్తోందన్నారు. పాము కాట్లు లేదా ఇతర ప్రమాదాల వల్ల కాపరులు మరణించినట్లయితే వారి కుటుంబాలకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పరిహారం అందించనున్నట్లు మంత్రి ప్రకటించారు. నట్టల నివారణ కార్యక్రమం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి, ఉత్పాదకత పెరుగుతుందని, అనవసర మరణాలు తగ్గుతాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని, వెటర్నరీ సిబ్బందితో సహకరించాలని కాపరులను ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బి.సి. సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్, అధికారులు, గొర్రెల కాపరి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం, చిత్రంలో మంత్రి శ్రీహరి

# ఎస్ఐఆర్‌తో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి**

**వనపర్తి,డిసెంబరు 22 ప్రభాతవార్త:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్ఐఆర్‌తో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి,అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యానాయక్,ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలసి వీసిలో పాల్గొన్నారు.ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా 2002 ఓటర్ జాబితాతో 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

ఎస్ఐఆర్ 2002 ను ఎస్ఎస్ఆర్ 2025లింకేజీ ప్రక్రియ, అదేవిధంగా 2002 ఓటర్లతో వారి కుటుంబ సభ్యుల లింకేజీ ప్రక్రియ బూత్ స్థాయి అధికారులతో వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు. వీసీ అనంతరం తహసీల్దార్లతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్ఐఆర్‌తో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వనపర్తిలో ఇప్పటివరకు 48.96 శాతమే పూర్తి చేశారని, ప్రక్రియను మరింత వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రతిరోజు ప్రతి మండలం నుంచి 100 మందిని మ్యాపింగ్ చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ విషయంపై బూత్ స్థాయి అధికారులకు సూచనలు చేయాలని, 10 శాతం కన్నా తక్కువ ఉన్నవారికి షోకాస్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్నికల సంఘం ఆదేశించిన ప్రకారం ఓటరు జాబితాలో బ్లర్ గా ఉన్న ఫోటోలను పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించి ఫామ్ 8 ద్వారా ఫోటోలను బిఎల్ఓలతో అప్డేట్ చేయించే ప్రక్రియను కూడా పూర్తి చేయాలన్నారు. ఈ ప్రక్రియ వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో తహసిల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి




విసిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అధికారులు

## సీఎం స్థాయిలో ఉండి అవగాహన లేకుండా
# మాట్లాడడం సరికాదు

**మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ధ్వజం**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు

**ఆత్మకూర్ డిసెంబర్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యత నిర్వర్తిస్తూ సాగునీటి జలాల విషయంలో అవగాహన లేకుండా మాట్లాడడం ముఖ్యమంత్రి స్థాయికి తగదని రాష్ట్ర మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి 2009 టీఎంసీలకు మాత్రమే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పందపత్ర పై సంతకం చేసాడంటూ అబద్ధాలు ప్రచార చేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగదని వారు పేర్కొన్నారు. 2015 సంవత్సరంలో భచావత్ ట్రిబ్యునల్ ప్రకారంగా 811 టిఎంసి ఇలలో కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక వడంబడిక మేరకు తెలంగాణ ప్రాంతానికి 209 టీఎంసీలు ఆంధ్రప్రతానికి 811 టిఎంసిలు వాడుకోవాలని మరో సంవత్సరం తర్వాత కేఆర్ఎంబి నిబంధనల మేరకు నీటి వినియోగంపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించి – మిగతా4లో..

## ఇటిక్యాలలో ప్రమాణ స్వీకారం చెయ్యని
# 17మంది వార్డు మెంబర్లు

**ఎర్రవల్లిలో 144 మంది వార్డ్ మెంబర్లు ప్రమాణస్వీకారం**

**ఇటిక్యాల డిసెంబర్ 22, ప్రభాతవార్త ;**ఇటికాల మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో 130 వార్డులు ఉండగా సోమవారం ఆయా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఉత్తరా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు పదవి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అయితే గ్రామాలలో ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మద్దతుదారులు. టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మద్దతుదారులు హోరాహోరీగా ఎన్నికల బరిలో నిలిచి ఆయా గ్రామపంచాయతీలలో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల మద్దతుదారులు సర్పంచులుగా,ఉపసర్పంచ్ లు, వార్డ్ నెంబర్లుగా గెలుపొందారు. దీంతో సోమవారం పదవి ప్రమాణస్వీకారం ఉండటంతో మండలంలోని వివిధ గ్రామాలలో కొన్ని అనివార్య కారణాలవల్ల 17 మంది వార్డు మెంబర్లు పదవి ప్రమాణ స్వీకారం చేయలేదని ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్ తెలిపారు.అలాగే కొత్త ఎర్రవల్లి మండలంలో 15 పంచాయతీలలో 144 వార్డులకు గాను గెలిచిన వార్డు మెంబర్లు సోమవారం పంచాయతీలలో పదవి ప్రమాణ స్వీకారం చేసినట్లు ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్ తెలిపారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

# సాగు లక్ష్యం సాధించాలి

- 1500ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటల పెంచాలి
- 700ఎకరాలు అనుమతి పొంది 303ఎకరాల్లో తోటల పెంపకం
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 22,ప్రభాతవార్త :** జిల్లాలో ఆయిల్‌ఫాం సాగు లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉద్యాన,వ్యవసాయ శాఖ, సహకార శాఖ, అనుబంధ శాఖలతో జిల్లాకలెక్టర్ ఆయిల్‌పామ్‌పై సమీక్షపై సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యంమేరకు ఆయిల్ పామ్ పంట సాగు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ పంట సాగు అయ్యేలా చర్యలు తీసుకోవాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరములో, మన జిల్లాకు 1500ఎకరాల్లో ఆయిల్ పామ్ కొత్త తోటలు పెట్టించాలని లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 714 ఎకరాలకు పరిపాలన అనుమతులు పొంది, 303 ఎకరాలలో కొత్త ఆయిల్ పామ్‌తోటలు పెట్టించడం జరిగిందన్నారు.మిగిలిన లక్ష్యమైన,1197ఎకరాలు రాబోయివు రెండునెలల్లో సాధించడానికి,వ్యవసాయ,ఉద్యాన మరియు సహకారశాఖలు కలిసికట్టుగా పనిచేయవలిసి ఉంటుందని ఆదేశించారు.ఈవిధంగా జిల్లాలో ఆయిల్ పామ్‌సాగు విస్తీర్ణమును పెంచాలని,అందుకు తగువిధంగా రైతులకు అవగాహనా కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.2020-21 ఆర్థిక సంవత్సరంనుండి ఇప్పటివరకు మహబూబ్‌గర్‌జిల్లా యందు 4,600 ఎకరాలలో,ఉద్యానశాఖ సబ్సిడీపై,1191రైతుల,క్షేత్రంలో ఆయిల్ పామ్ తోటలను నాటించారు.ఇట్టి తోటలలో, 2020-21 –మిగతా4లో..

## గద్వాలలో ఘనంగా జిల్లాస్థాయి
# బాల వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

**సైన్స్ ఎగ్జిబిషన్ అనేది ఒక పండుగ లాంటిది**

**విద్యార్థుల్లో ఆసక్తి,ఆలోచన శక్తి, కొత్తదనం పెంచుతుంది**

**సమాజానికి ఉపయోగపడేలా ఆవిష్కరణలు చేయాలి : కలెక్టర్ బియం . సంతోష్**

**జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కృష్ణ మోహన్ రెడ్డి, విజయుడు**

**గద్వాల డిసెంబర్ 22, ప్రభాతవార్త:** విద్యార్థులు పుస్తకాల చదువుకే పరిమితం కాకుండా,వాటిని ప్రాక్టికల్‌గా ఉపయోగించి, సమాజానికి ఉపయోగపడేలా ఆవిష్కరణలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక 2025 26 శ్రీనివాస రామానుజన్ ప్రదర్శనను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ అనేది ఒక పండుగ లాంటిదని,ఇది విద్యార్థుల్లో ఆసక్తి,ఆలోచన శక్తి, కొత్తదనం పెంచుతుందని అన్నారు.చిన్నప్పటి నుంచి ఇలాంటి ప్రదర్శనల్లో పాల్గొంటే పిల్లల్లో ఇన్నోవేషన్ ఆలోచనలు బలపడతాయని తెలిపారు.జిల్లాలో రెండు రోజుల పాటు వైజ్ఞానిక ప్రదర్శను నిర్వహించినట్లు తెలిపారు.తాను పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడు సైన్స్ ఎగ్జిబిషన్లలో ఎంతో ఆనందంగా పాల్గొన్నానని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.చిన్న వయసులోనే శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెరిగితే భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తోడ్పడే శాస్త్రవేత్తలు తయారవుతారని తెలిపారు.అలాగే సైన్స్ ఎగ్జిబిషన్లు మూఢనమ్మకాలను తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ చెప్పారు.ప్రతి విషయానికి శాస్త్రీయ కారణం ఉంటుందని, ఆధారాలు లేని నమ్మకాలను నమ్మకూడదని ఈ ప్రదర్శనల ద్వారా విద్యార్థులు తెలుసుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా థామస్ ఆల్వా ఎడిసన్ ఉదాహరణను ప్రస్తావిస్తూ,ఆయన బల్బును కనుగొనడంలో ఎన్నోసార్లు విఫలమైనా నిరుత్సాహపడలేదని,ప్రతి ప్రయత్నం ఒక కొత్త పాఠమని చెప్పారు.విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు, నమూనాలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు.మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ప్రయోగాలు తీసుకువచ్చిన ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రజలకు ఉపయోగపడే విధంగా అవసరాలను గుర్తించి వాటిని ఆవిష్కరణలు చేయాలని సూచించారు.అభివృద్ధి చెందిన భారతదేశం - స్వయం సమృద్ధి భారతదేశం అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన భవిష్యత్ భారత నిర్మాణానికి దిశానిర్దేశం చేస్తుందని అన్నారు.జిల్లాలో ఈ సారి ప్రదర్శనలో 200కి పైగా ప్రయోగాలు తీసుకువచ్చిన ప్రతి విద్యార్థి విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.చిన్న ఇన్నోవేషన్ల కూడా ప్రపంచస్థాయిలో ప్రభావం చూపగలవని,ప్రతి ఒక్కరు తమ ప్రయత్నాలను ప్రజలకు నిజమైన ఉపయోగం కలిగేలా చేయాలని అన్నారు.జిల్లాస్థాయిలో నిర్వహించిన ప్రదర్శన కోసం కృషిచేసిన ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.అలంపూర్ శాసన సభ్యులు విజయుడు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థుల శాస్త్రీయ ఆలోచన,సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఒక అద్భుత వేదికని అన్నారు.అనంతరం ప్రదర్శనలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను కలెక్టర్,ఎమ్మెల్యేలు పరిశీలించారు.విద్యార్థులు తమ ప్రాజెక్ట్‌లను వివరించగా,వారు ఆసక్తిగా విని,అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ లక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్ గౌడ్,జిల్లా సైన్స్ అధికారి భాస్కర్ పాపన్న,పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక దేవి, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస రామానుజన్ ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు కృష్ణ మోహన్ రెడ్డి, విజయుడు, కలెక్టర్ సంతోష్

## ఆత్మకూరులో ఘనంగా గణిత దినోత్సవం

**ఆత్మకూర్ డిసెంబర్ 22, ప్రభాతవార్త ;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి పాఠశాలలో సోమవారం రోజు జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా గణిత దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లతా గంగాధర్ మాట్లాడుతూ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చూపిన మార్గంలో గణిత దినోత్స వాన్ని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లుగా తెలిపారు. అంతకుముందుగా శ్రీనివాసం రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన మరియు క్విజ్ పోటీలను నిర్వహించి ప్రతిభ గణపతి ఇచ్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటుగా పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

## హలో టీచర్ ఛలో జనగామ గోడ పత్రిక విడుదల

**ముసాపేట్, డిసెంబరు 22 ప్రభాతవార్త :** డిసెంబర్ 28,29 తేదీలలో జనగామ జిల్లాలో జరిగే టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సుకు సంబంధించిన గోడపత్రికను మూసాపేట ఎంఈఓ నాగయ్య , వేముల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ జడ్‌పిహెచ్ఎస్ మూసాపేట్ ఇన్చార్జి హెచ్ఎం పంమేశ్వర్ విడుదల చేయడం జరిగింది. టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి భాస్కర్ మాట్లాడుతూ ఈ సదస్సుకు పాఠశాల విద్యా సంచాలకులు డా.నవీన్ నికోలాస్ , ప్రొ॥ కె.నాగేశ్వర్, కేంద్ర ఆర్టిఐ పూర్వ కమిషనర్ మాడభూషి శ్రీధరాచార్యులు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్య వక్తలుగా పాల్గొని సందేశం ఇవ్వనున్నారని కావున ఈ సదస్సుకు మండలంలోని ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జయంతి, మండల ప్రధాన కార్యదర్శి నరేష్, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్ నర్సప్ప, జడ్పీహెచ్ఎస్ మూసాపేట్ పాఠశాల ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


గోడపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

## సమన్వయంతో అభివృద్ధికి బాటలు వేద్దాం

### ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

**చిన్న చింతకుంట, డిసెంబరు 22 ప్రభాతవార్త :** రాజకీయాలకతీతంగా సమన్వయంతో మండలంలోని ఆయా గ్రామాల అభివృద్ధికి బాటలు వేద్దామని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని అమ్మాపూర్ గ్రామంలో గ్రామ సచివాలయంలో నూతన సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన రంజిత్ కుమార్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల సంక్షేమానికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మండలంలోని 18 గ్రామపంచాయతీలో నూతన సర్పంచులుగా ప్రమాణ స్వీకారంతో కొలువు దీరారు. ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీలో నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు రాష్ట్ర ఎన్నికల సంఘం సందేశాన్ని చదివి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు తమ గ్రామాభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు పని చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తెలిపారు.


నూతన సర్పంచ్ రంజిత్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

## నూతన పాలక మండలి


## గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టాలి : ఎమ్మెల్యే

**అడ్డాకుల, డిసెంబరు 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో అడ్డాకులగ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బి.దశరథ రెడ్డి, ఉపసర్పంచ్ సాయి సాగర్, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకమండలి గ్రామ సర్పంచ్ గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని గ్రామ ప్రజలు అందించిన విజయానికి కృతజ్ఞతగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. గ్రామంలో సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయాలనే దిశగా అడుగులు వేస్తుందని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు చేర్చే విధంగా తోడ్పడాలని గ్రామ నూతన పాలక మండలికి సూచించారు. గ్రామ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేఖర్, ఎంపీడీవో, మండల అధికారులు మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కె.నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బి.శేఖర్ రెడ్డి, వేగనాద్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## టిడిపి తరపున గెలిచిన సర్పంచ్‌కు సన్మానం

**దామరగిద్ద, డిసెంబరు 22 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం లింగారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కావలి మొగలప్ప, సర్పంచ్ పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేశారు. మొగులప్ప టిడిపి తరఫున గెలిచినందుకు టిడిపి సీనియర్ నాయకులు రాములు యాదవ్ శాలువా తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిపించినందుకు ఒక బాధ్యతగా స్వీకరించి గ్రామ అభివృద్ధికి పునాదులు వేయాలని సూచించారు. గ్రామ ప్రజలందరూ కూడా సర్పంచు మొగులప్పకు సహాయ సహకారాలు అందించాలని గ్రామ ప్రజలను కోరారు. సర్పంచ్ మొగులప్ప గ్రామంలో మంచి పనులు చేసి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. మంచి పనులు చేస్తే మన పార్టీకి మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్, ఈరన్న గౌడ్, నర్సప్ప, నారాయణ గౌడ్, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.


దామరగిద్ద గ్రామంలో కొలువుదీరిన నూతన పాలకవర్గం

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**ఉప్పునుంతల, డిసెంబరు 22 ప్రభాతవార్త :** జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా గణితంలో చేసిన సేవలకు గాను ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు సురేందర్‌లు పాల్గొని గణిత ఉపాధ్యాయులు వెంకటయ్యను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


వెల్టూర్ హైస్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

# పంచాయతీలలో కొలువుదీరిన సర్పంచులు

## ప్రమాణ స్వీకారం చేయించిన అధికారులు

**భూత్పూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలకు కొత్తశోభ కన్పిస్తోంది. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డుసభ్యులు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అన్నాసాగర్ సర్పంచిగా ఆల శ్రీకాంత్‌రెడ్డితో పాటు ఉప సర్పంచిగా మాల్దె భాగ్యశ్రీ మరో 9 మంది వార్డు సభ్యులు ప్రమాణం చేశారు. కొత్త మొల్గరలో సర్పంచి మలిశెట్టి మున్నూరు వెంకటేష్ పదవీ బాధ్యతలు స్వీకరించగా, ఉపసర్పంచిగా ఎద్దులశిరీషతో పాటు మరో 9మంది వార్డుసభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పాతమొల్గరలో సర్పంచిగా ఎర్ర పెద్ద బాల్‌పాగయ్యతో పాటు పాటు ఉపసర్పంచిగా జె చక్రపాణిగౌడ్ మరో ఏడుగురు వార్డు సభ్యులు పదవీబాధ్యతలు చేపట్టారు. హస్నాపూర్‌లో సర్పంచిగా తాళ్ల గడ్డ సంజీవరెడ్డితో పాటు ఉపసర్పంచి అజ్జకొల్ల సాయివర్ధన్‌రెడ్డితో పాటు ఏడుగురు వార్డుమెంబర్లు ప్రమాణ స్వీకారాలు చేశారు. ఏవీఆర్ కాలనీ సర్పంచిగా పాత్లావత్ తారునాయక్‌తో పాటు ఉపసర్పంచిగా సభావత్ జైపాల్ మరో 5గురు వార్డుసభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. భట్టుపల్లి సర్పంచిగా లక్ష్మమ్మతో పాటు ఉపసర్పంచిగా పి రంగారెడ్డితో పాటు 5గురు వార్డు సభ్యులు బాధ్యతలు చేపట్టారు. చౌలతండా సర్పంచిగా కొర్రమణి, ఉపసర్పంచిగా ఇస్లావత్ గోపాల్‌తో పాటు మరో 7గురు వార్డుసభ్యులు ప్రమాణాలు చేశారు. వెల్కిచర్లలో సర్పంచిగా జమాల్‌పూర్ రమేష్ ప్రమాణ స్వీకారం చేయగా, ఉపసర్పంచిగా గోసుల రమేష్‌తో పాటు 11మంది వార్డు సభ్యులు బాధ్యతలు చేపట్టారు. కప్పెటలో జి మాసగౌడ్ సర్పంచిగా పదవీబాధ్యతలు స్వీకరించగా, ఉపసర్పంచిగా పిట్టల మల్లేష్ మరో 9మంది వార్డు సభ్యులు ప్రమాణం చేశారు. కరివెనలో సర్పంచిగా బి నాగరాణి, ఉపసర్పంచిగా కొత్తకాపు రాఘవేందర్‌రెడ్డి మరో 11మంది వార్డు మెంబర్లు పదవీబాధ్యతలు తీసు కున్నారు. కొత్తూర్ నుంచి సర్పంచిగా గొడుగు గంగమ్మతో పాటు ఉప సర్పంచి చిట్లపల్లి సత్తయ్య మరో 7గురు వార్డు సభ్యులు ప్రమాణాలు చేశారు. లంబడికుంటతండా నుంచి సర్పంచిగా సభావత్ మాన్యనాయక్, ఉపసర్పంచిగా సభావత్ లక్ష్మణ్ మరో ఏడుగురు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారాలు చేశారు. మద్దిగట్ల సర్పంచిగా యువకుడైన నత్తి సురేష్, ఉపసర్పంచిగా కదిరె రవీందర్‌రెడ్డితో పాటు 11మంది వార్డు సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. పెద్దతండా సర్పంచిగా ఉడుత్యావత్ సుశీల, ఉపసర్పంచిగా శంకర్‌తో పాటు ఏడుగురు వార్డుసభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పోతులమడుగు సర్పంచిగా గంగుల ఆనంద రెడ్డి, ఉపసర్పంచిగా బత్తుల వెంకటేష్‌తో పాటు మరో 9మంది వార్డు మెంబర్లు పదవీబాధ్యతలు స్వీకరించారు. రావులపల్లి గ్రామ పంచాయతీకి సర్పంచిగా తొండ శ్రీశైలం, ఉపసర్పంచిగా పుర్ర లక్ష్మమ్మ తోపాటు 7మంది వార్డుసభ్యులుగా ప్రమాణం చేశారు. శేర్పల్లి(హెచ్) సర్పంచిగా రాచమోని చంద్రకళ, ఉపసర్పంచిగా బోల అంజనేయులు మరో 11 మంది వార్డు మెంబర్లు పదవీబాధ్యతలు చేపట్టారు. తాటికొండ సర్పంచిగా కల్పనారెడ్డితో పాటు ఉపసర్పంచిగా డిస్నమ్ రాములు 11మంది వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. తాటిపర్తి సర్పంచిగా హబీబున్నిసా బేగం ఉపసర్పంచిగా మద్ద రాఘవేందర్ మరో 9మంది వార్డు మెంబర్లు పదవీ ప్రమాణ స్వీకారాలు చేపట్టారు. ప్రమాణ స్వకారోత్సవాలకు పలు పార్టీల నాయకులు పాల్గొని నూతన పంచాయతీ పాలక వర్గం సభ్యులను అభినందిస్తూ శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కొత్త మొల్గర, కప్పెట, పాతమొల్గర, పోతులమడుగులలో జరిగిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణా స్వీకారోత్సవాలకు ముఖ్యఅతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్ రెడ్డి హాజరై వారిని అభినందిస్తూ శాలువలు, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఎమ్మెల్యేతోపాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఇతర పార్టీ సీనియర్ నాయకులు నర్సింహ్మారెడ్డి, హరియా నాయక్, రాంరెడ్డి తదితరులు పాల్గొని నూతన పాలకవర్గాలను అభినందించారు. ఏవీఆర్ కాలనీ గ్రామ పాలక వర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస రెడ్డి హాజరై సర్పంచి, ఉపసర్పంచి, వార్డు సభ్యుల్ని సత్కరించి అభినందించారు. అన్నాసాగర్, శేర్పల్లి(హెచ్), తాటిపర్తి, కొత్తూరు, లంబడికుంట తండాలలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఇతర నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూషసాయిలు, సత్తూర్ అశోక్‌గౌడ్, ఆకుల వెంకటయ్య, నర్సింహ్మాగౌడ్, మొహ్మద్ సాధిక్, ఎండి ఫసియోద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాభివృద్ధికి తోడ్పడండి : ఎమ్మెల్యే జీఎంఆర్**

నూతనంగా ఎన్నికై సోమవారం పదవీ బాధ్యతులు స్వీకరించిన సర్పంచులు, ఉపసర్పంచులు వార్డు మెంబర్ల సహకారంతో గ్రామాభివృద్ధికి పాల్పడాలని ఎమ్మెల్యే జీఎంఆర్ సూచించారు. గ్రామాలలో ఏవైనా సమస్యలుంటే సత్వరం పరిష్కరించే దిశగా అడుగులేయాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం నూతన పాలక వర్గాలకు తన వంతు సహాయ, సహకారాలందిస్తానని ఎమ్మెల్యే జీఎంఆర్ హామీ ఇచ్చారు.


కొత్తమొల్గరలో సర్పంచి వెంకటేష్, ఉప సర్పంచి ఎద్దుల శిరీష, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేలు జీఎంఆర్, మేఘారెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు


అన్నాసాగర్ నూతన సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల

## ఆత్మకూరులో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన

**ఆత్మకూర్ డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అజయ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదల కడప కొట్టే విధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడంతో పాటుగా పథకం ఎత్తివేసేందుకు కుట్రలు పండుతుందని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. గతంలో ఈ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 10 మరియు కేంద్ర ప్రభుత్వం 90 నిధులతో పథకాన్ని కొనసాగిస్తూ పేదలకు ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పిస్తూ ఉపాధిగా మారిన ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుందని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ నాయకుల పేర్లు మీద కొనసాగుతున్న పథకాలను మారుస్తూ మతరంగు పొలుముతూ పథకాలకు కొత్త పేర్లు నియామకం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా ఈ పథకం ద్వారా కేవలం కూలీలే పని చేయాలంటూ గతంలో వామపక్షాల మద్దతుతో ఏర్పాటైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం నూతనంగా ఏర్పాటు చేసిన చట్టం ద్వారా యంత్రాలు కొనసాగించాలని ప్రత్యేకంగా పేర్కొనడం కూలీల సంఖ్యను తగ్గించడమే కాకుండా పథకం రద్దు చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను దేశవ్యాప్తంగా ప్రజలు ముక్తకంఠంతో తిరస్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిపిఎం నాయకులు పోలన్న ఘటన నరసమ్మ సవరమ్మ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## కొలువుదీరిన కొత్త సర్పంచుల పాలకమండలి

**వీపనగండ్ల డిసెంబర్ 22, ప్రభాతవార్త;** ఇటీవల 17వ తేదీన జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు వార్డు మెంబర్ల సోమవారం నాడు ఆయా గ్రామపంచాయతీలలో ప్రమాణ స్వీకారం పంచాయతీ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయించారు. దానితోపాటు ఉపసర్పంచులుగా ఎన్నికైనటువంటి వారు ఈ పాలక మండలిలో భాగస్వాములు అయ్యారు. వీపనగండ్ల మండలంలో మొత్తం 14 గ్రామపంచాయతీలలో ప్రమాణ స్వీకార కార్యక్రమం పూర్తి అయింది. అయితే ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కొత్త సర్పంచులను ఉద్దేశించి నాయకులు ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు వీపనగండ్ల మాజీ సర్పంచ్ గోదాల బీరయ్య యాదవ్ మాట్లాడుతూ వీపనగండ్ల మండల కేంద్రంలో 12 వార్డు మెంబర్లకు గాను 12 ను గెలుచుకొని రికార్డు సృష్టించడం జరిగిందని ఆయన తెలిపారు. మీసాల పర్వతమ్మ సర్పంచ్ అభ్యర్థికి 1504 ఓట్లు వేసి ప్రజలు ఆశీర్వదించారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా మాజీ సర్పంచులు గంగిరెడ్డి, నరసింహారెడ్డి, వంగూరి మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచులు నిర్వహించవలసిన అభివృద్ధి పనులను తెలియజేశారు. వారి అనుభవాలను పంచుతూ మాట్లాడారు అదేవిధంగా పుల్గర్ జర్ల గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ బత్తుల బాలరాజు మద్దతుగా టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ అయినా ఎద్దుల సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ గ్రామ పంచాయతీకి మేము చేసిన సేవలే ఇప్పుడు మా అభ్యర్థి విజయానికి కారణము అయ్యాయని ఆయన తెలిపారు. అదేవిధంగా బొల్లారం గ్రామ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, కొర్లకుంట గ్రామ సర్పంచ్ పానుగంటి శ్రీదేవి, తూముకుంట గ్రామ సర్పంచ్ పల్సర్ రామన్ గౌడు, సంపత్రావుపల్లి ఓరే వెంకటయ్య ,సంగినేనిపల్లి సర్పంచ్ గా పళ్ళ జయంతి, గోపాల్దిన్నె సర్పంచ్ గా దొడ్ల కవిత, గోవర్ధనగిరి సర్పంచ్ గా ముంత జ్యోతి, రంగవరం సర్పంచ్ గా మీనిగా శివ కుమార్, కల్వరాళ్ల సర్పంచ్ గా బండారి రాముడు, వల్లభాపురం సర్పంచ్ గా నల్లపోతుల స్వరాజ్యలక్ష్మి, వల్లభాపురం తాండ సర్పంచ్ గా రాత్లావత్ శివమ్మ, నాగర్లబండ తండా సర్పంచ్ గా గోపాల్ నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈరోజు నుండి గ్రామపంచాయతీలలో సర్పంచ్ల పాలకమండలి ద్వారా పనులు కొనసాగించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.



సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న మీసాల పార్వతమ్మ


### ఘనంగా గణిత దినోత్సవాన్ని జరుపుకున్న విదార్థులు

**వీపనగండ్ల డిసెంబర్ 22, ప్రభాతవార్త;** మండలంలోని కలవరాళ్ల గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం సోమవారం నాడు నిర్వహించారు. మోడల్స్ వర్కింగ్ మోడల్స్ ప్రతి సెక్షన్ నుంచి ఐదు మోడల్స్ తీసుకొని ప్రదర్శించడం జరిగింది. పాఠశాల విద్యార్థులతో పాటు ప్రైమరీ స్కూల్ విద్యార్థులు కూడా తిలకించారు. ఆ తర్వాత గణితంలో క్విజ్ పోటీలు కూడా నిర్వహించారు. ఈ పోటీలను నాలుగు టీంలు విభజించి నిర్వహించారు. ఈక్విజ్ శకుంతల టీం లీడర్ జువే రియా, అరఫాన్ గెలుచుకున్నారు. అదేవిధంగా సైన్స్ ఎగ్జిబిట్స్ లో మొదటి బహుమతి మీనాక్షి, రేహన్ ,శరత్ సెకండ్ ప్రైజ్ యశ్వంత్ గెలుచుకున్నారు. అదే విధంగా జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ లో ద్వితీయ బహుమతిగెలుచుకున్న మోహన్ కుమార్, కార్తీక్ రెడ్డి లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు మధుసూదన్ గుప్త, ఏ. బక్కన్న , జితేందర్, రాధాకృష్ణ, నిరంజన్, మన్యం శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## అట్టహాసంగా సర్పంచుల ప్రమాణ స్వీకారం

**ఉప్పునుంతల, డిసెంబరు 22 ప్రభాతవార్త :** గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనకు నేటితో ముగింపు పలికింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులతో సోమవారం మండలంలోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు మండలానికి నియమితులైన అధికారులు సర్పంచులు, వార్డుసభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో మండలంలోని 27గ్రామ పంచాయతీలకు ఎన్నికైన సర్పంచులు, 222మంది వార్డుసభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమాలకు సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఎంపీడీఓ వరుణ్ తేజ, తహసీల్దార్ అద్దంకి సునీత, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఎఓ రమేష్, మండల విద్యాశాఖాధికారి చంద్ర శేఖర్ హాజరైన అధికారులు నూతన ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచులను, వార్డు సభ్యులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామాల అభివృద్ధికి పారదర్శక పాలన అందిస్తూ ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని వారు సూచించారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలకు మెరుగైన సేవలందింపులో నూతన సర్పంచులు కీలక పాత్ర పోషించాలని అధికారులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు కట్టఅనంత రెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణనర్సింహారెడ్డి, ఎన్ఆర్ఐ అడ్వైజర్ బొజ్జ అమరేందర్‌రెడ్డి, బొజ్జరవీందర్ రెడ్డి, అయ్యవారిపల్లి, వెల్టూరు, పెనిమిళ్ళ, కంసానిపల్లితో పాటు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుసభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ప్రమాణ స్వీకారానికి కేటాయించిన అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజయోత్సవ ర్యాలీ మండలంలో గెలుపొందిన సర్పంచులు సోమవారం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం ముగిసిన వెంటనే గ్రామాలలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం చేసిన తదుపరి డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.


ఉప్పునుంతలలో ప్రమాణం స్వీకారం చేయిస్తున్న ఎంపిడిఓ వరుణ్ తేజ


వెల్టూర్ లో సర్పంచ్ వెంకటేష్ చే ప్రమాణ స్వీకారం చేయిస్తున్న తహసీల్దార్ అద్దంకి సునీత


పెనిమిళ్ళ లో ప్రమాణ స్వీకారం చేస్తున్న సర్పంచ్ మేడసాని శ్రీలత విజేందర్ రెడ్డి

## ప్రమాణ స్వీకారం పాల్గొన్న ఎమ్మెల్యే


సర్పంచ్ ప్రమాణ స్వీకారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**పెబ్బేర్, డిసెంబరు 22 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం తో మాలపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గుడిసె అశోక్ కుమార్, ఉప సర్పంచ్ రాంబాబు, వార్డ్ మెంబర్‌ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొని నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ వెంకట్రాములు యాదవ్, సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, గంధం రంజిత్, మాజీ ఎంపీటీసీ మన్యం, నరేందర్, గ్రామ ప్రెసిడెంట్ శ్రీనివాస్, రంగన్న, మహాదేవులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### శాంతి యుత వాతావరణంలో

## సమస్యలను పరిష్కరించుకోవాలి : ఎస్ఐ

**ఉప్పునుంతల, డిసెంబరు 22 ప్రభాతవార్త:** గ్రామాలలో నెలకొన్న సమస్యలను శాంతియుత వాతావరణంలో పరిష్కరించుకునే మార్గం ఎంచుకోవాలని ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని దేవదారికుంట తండాలో మండలన్యాయం సేవాధికరసంస్థ, అచ్చంపేట మెజిస్ట్రేట్, ఉప్పునుంతల పోలీసుల ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో వివిధరకాల అవగాహన కల్పించారు. ఈ సదస్సులో బార్‌అసోసియేషన్ అధ్యక్షులు మస్తాన్, సీనియర్ న్యాయవాదులు రవికుమార్, కర్నె లక్ష్మీనారాయణ, శ్రీధర్, వెంకట్ శెట్టి, సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచుల ప్రమాణస్వీకార కార్యక్రమం

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య



సర్పంచ్ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న సరితా తిరుపతయ్య.

**మల్దకల్ డిసెంబర్ 22, ప్రభాతవార్త;** మల్దకల్ గ్రామ సర్పంచిగా ఉప్పరి చిట్టెమ్మ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ సత్యమ్మ ప్రమాణస్వీకార వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ భర్త తిరుపతయ్య హాజరై నూతన పరిపాలక కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు..వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సమన్వయంతో పనిచేద్దాం.. గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం!

●వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**పెద్దమందడి, డిసెంబరు22 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని వనపర్తి శాసనసభ్యులుతూడి మేఘారెడ్డి పేర్కొ న్నారు. సోమవారం కొత్తగా కొలువుదీరిన గ్రామ పాలకవర్గం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యు ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై వారిని శాలువాలతో సత్కరించి అభినందిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిశాయని గెలిచిన ఓడిన గ్రామంలో అందరు సమానమేనని పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి కొత్త పాలకవర్గం కృషి చేయాలని ఆయన అన్నారు.ప్రతి గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్‌వార్డు సభ్యులందరూ గ్రామాభివృద్ధి కోసం పెద్ద జీతగాడిలా పనిచేసే అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రేవంత్‌రెడ్డి టీంలో విజయం సాధించిన తొలి సర్పం చులు మీరని ప్రభుత్వానికి ఎక్కడ చెడ్డపేరు రాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. నెల రోజుల్లో గ్రామాలలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరించి గ్రామాలను అద్దంలా తీర్చిది ద్దాలని సర్పంచ్‌లకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి పెద్దమందడి మండలం.. వీరాయపల్లి, పామిరెడ్డిపల్లి, చిన్న మందడి,పెద్దమందడి గ్రామాలలో నిర్వహించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డుసభ్యుల, ప్రమాణ స్వీకారకార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాలకు కావలసిన నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తుందన్నారు. పెద్ద ఎత్తున అవసరమయ్యే పనులకు ఎమ్మెల్యే నిధుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధుల నుంచి నిధులు రాబట్టి అభివృద్ధి చేసుకుందామని సర్పంచులు గ్రామాలలో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధికూలీల పొట్టలు కొట్టేందుకే వాటా తగ్గింపు

◆ సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్

**వనపర్తి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** దేశంలో ఉపాధి కూలీల పొట్టలు కొట్టేందుకే కేంద్రం ఉపాధి హామీకిచ్చే 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించిందని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ విమ ర్శించారు. వనపర్తి అంబేద్కర్ చౌక్‌లో ఉపాధి హామీ పథకంపై కేంద్ర బిజెపి వైఖరికి నిరసనగా ధర్నా చేశారు. మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి కేంద్రం 90 నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రాలు 40 శాతం నిధులు సమకూర్చాలన్న నిబంధన దురుద్దేశపూరితమన్నారు. నిధుల కొరతతో రాష్ట్రాలు విలవిలలాడుతున్నాయని ఉపాధి హామీ పథకానికి 40 శాతం నిధులు ఎలా ఇస్తాయని ప్రశ్నించారు. యూపీఏ ప్రభుత్వంలో కమ్యూనిస్టుల కృషి ఫలితంగా ఉపాధి హామీ పథకం వచ్చిందని ఏళ్లగా కూలీల కడుపులు నింపుతోందన్నారు. బిజెపి వచ్చాక ఉపాధి హామీ పథకానికి ఇచ్చే నిధులను క్రమంగా తగ్గిస్తూ వస్తుందన్నారు. 40శాతం నిధులు రాష్ట్రాలు సమకూ ర్చలేకపోతే పథకం మూలన పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశం కూడా ఇదే అన్నారు. వాటాను 60శాతానికి తగ్గించి వంద నుంచి 125 పని దినాలకు పెంచుతామని చెప్పటం కుట్ర పూరితమన్నారు.2020,21 సంవత్సరంలో ఉపాధి హామీకి రూ. 1,11,000 కోట్లు కేటాయించగా 2025, 26 లో రూ.80 వేల కోట్లకు తగ్గించారని దీని వెనక ఆంతర్యం ఏమిటని నిలదీశారు. 90శాతం వాటాను యథాతథంగా కొనసాగించాలని బడ్జెట్లు 2 లక్షల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి దేశ స్వాతంత్ర సమరానికి సారథ్యం వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు పెడితే మహాత్మా గాంధీ పేరు తొలగించి వికసిత్ జిరామ్ జి గా పేరు పెట్టడం దురుద్దేశ పూరితమన్నారు. మాజీ సర్పంచ్ కళావతమ్మ, కేతేపల్లి ఉపసర్పంచ్ కృష్ణవేణి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. శ్రీరామ్, పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు శిరీష, నేతలు నరేష్, రమణ, బాలేమియా,రాంబాబు, జ్యోతి, సుప్రియ, రూప, భారతి, అలివేల పాల్గొన్నారు.

## కొలువుదీరిన గ్రామపంచాయతీల నూతన పాలకవర్గాలు



బిజినేపల్లి సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి, డిసెంబరు22 ప్రభాతవార్త:** మండలంలో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ఎట్టకేలకు సోమ వారం నూతనంగా ఎన్నికైన పాలక వర్గాలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాల యాలను సంబంధిత పంచాయతీ కార్య దర్శులు సర్వాంగ సుందరంగా తీర్చిది ద్దారు. తమ అనుచర గణం, నాయకుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యు లు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. బిజినపల్లిలో మిద్దె ఇందిర, మంగనూరులో జాలం నాగయ్యయాదవ్, గంగారం ఉప్పలమోని లక్ష్మమ్మ, అల్లీపూర్ జంగిటి కోటేశ్వర్ , వెంకటాపూర్ నరసింహారెడ్డి, సల్కేర్ పేట అబ్బ రాములు, వసంతాపూర్ గడ్డంపల్లి ప్రశాంత్ రెడ్డి, వెల్గొండ నాగోలు నాగిరెడ్డి, కారుకొండ సురభి ఉమారాణి, బోయాపూర్ డి.ప్రణీత , లట్టుపల్లి మారేపల్లి శివలీల, లింగసానిపల్లి పిట్టల చంద్రకళ ,మమ్మాయిపల్లి ఏటవాలి సరోజనమ్మ, గౌరారం ఎండి జైనలాబుద్ధిన్,మహదేవునిపేట ఆంజనేయులు,వట్టెం పిట్టల జ్యోతి , ఖానాపూర్ మట్ట ఇంది రమ్మ, గుడ్లనర్వ లేట్ల బాలస్వామి, పాలెం బోనాసి రామకృష్ణ, శాయిన్‌పల్లి కొంగరి శంకర్, పోలెపల్లి పానుగంటి మాధవి, చిన్నపీర్ తండా మునీందర్ నాయక్, గౌరారం తండా వి.జ్యోతి, భీమ్యాతండా రాత్లావత్ రామచందర్, మీట్యాతండా ఇస్లావత్ పూల్యానాయక్, పెద్దతండా రాత్లావత్ సక్రు,కారుకొండ తండామూడవత్ గోపాల్, ఎర్రకుంట తండా మూడవత్ కృష్ణ, ఉడుగులకుంట తండా కే.బుజ్జి, వసురాం తండా రాత్లావత్ విజయ,నక్కల చెరువు తండా వర్త్య వత్ గోరి, బోరు సుగడ్డ తండా కేతావత్ లలిత , కల్వకుంట్ల తండా కేతావత్ సరోజ, రామ్ రెడ్డి పల్లి పాత్లావత్ సాలి స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు.నూతన పాలకవర్గ సభ్యులకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో జరిగిన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాలలో బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ గ్రామ పంచాయతీకి విరాళం



లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్‌కు విరాళం అందజేస్తున్న జ్యోతి వెంకటేష్

**ఉప్పునుంతల, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ఉప్పు నుంతలలోని లక్ష్మాపూర్ గ్రామ పంచాయతీ పాలక మండలికి సోమవారం నిర్వహించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వావిలాల జ్యోతి వెంకటేష్ పాల్గొని ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామ సర్పంచ్ సహాయ నిధికి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భం గా గ్రామాభివృద్ధి పట్ల ఆయన చూపిన నిబద్ధత అభినందనీయమని పలువురు గ్రామస్థులు,నాయకులు కొనియాడారు. ప్రజాప్రతినిధులకు, గ్రామ సంక్షేమానికి సహకరించాలనే ఉద్దేశంతో వావిలాల జ్యోతి వెంకటేష్‌లు అందజేసిన విరాళం అందజేయడం అభినందనీయమనీ అన్నారు. అనంతరం జరిగిన ప్రమాణ స్వీకారం చేసిన గ్రామ సర్పంచ్ బీసం గోపాల్, ఉపసర్పంచ్ సామశాంతమ్మతో పాటు వార్డు సభ్యులందరినీ వావిలాల జ్యోతి వెంకటేష్‌లు అభినందించారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలక మండలిని అభినందించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. లక్ష్మాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యం : సర్పంచ్ అనంతమ్మ అయ్యప్పరెడ్డి



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన ప్రజాప్రతినిధులు

**ధన్వాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని గున్ముక్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్ని కైన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా విజయం సాధించిన చంద్రనోళ్ల అనంతమ్మ అయ్యప్పరెడ్డి గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ఉన్నత అధికా రులు, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, యువకులు భారీ సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు. ఉపసర్పంచ్‌గా నడిమింటి నర్సిములు, అలాగే వార్డ్ మెంబర్లు కూడా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు.

# గ్రామాలలో కొలువుదీరిన కొత్త సర్పంచులు

◆ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రమాణం స్వీకారం చేసిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు


◆ కొండేరు, ఎర్రవల్లి గ్రామాల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు



కొండేరులో సర్పంచ్ గా ప్రమాణస్వీకారంలో పాల్గొన్న అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల డిసెంబర్22, ప్రభాతవార్త;** ఈనెల 17వ తేదీ మూడవ విడతలో ఉమ్మడి మండలంలో 29 గ్రామ పంచాయతీలలో వావిలాల, మొగలి రావల్ చెరువు,ఆర్. గార్లపాడు గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 26 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగగా సర్పంచులుగా, ఉపసర్పంచులుగా వార్డ్ నెంబర్లుగా ఎన్నికయ్యారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు గ్రామాలలో కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్ లు వార్డు నెంబర్లు ప్రమాణ స్వీకారం కార్యక్ర మం నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వ ర్యంలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు పదవి ప్రమాణ స్వీకారం చేపట్టా రు. అందులో భాగంగా ఇటికాల మండలంలోని మునగాల గ్రామంలో సర్పంచ్‌గా కొప్పుల ప్రభాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్‌గా పుణ్యవతి, మరో నలుగురు వార్డ్ మెంబర్లు పంచాయతీ కార్యదర్శి గంగాధర్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఉదండాపురంలో సర్పంచ్ గా గొల్ల మహేష్ యాదవ్, గోపాల్ దిన్నె లో వెంకటేశ్వరమ్మ,మొగలి రావాల్ చెరువులో జయమ్మ, పెద్దదిన్నెలో జి. సుజాత,నక్కలపల్లి లో రాజ్ కుమార్, వావిలాలలో చిన్న మోహన్ గౌడ్, చాగాపురంలో బి. సావిత్రమ్మ, సాతర్లలో అంచమ్మ, శనగపల్లిలో చిట్టెమ్మ, షాబాద్ లో దేవిడ్, ఇటిక్యాలలో జివేందర్ రెడ్డి, బుడ్డా రెడ్డి పల్లి లో కే. స్రవంతి, శివంపల్లిలో లక్ష్మన్న, అలాగే వారి ప్యానల్ లో గెలుపొందిన ఉపసర్పంచులు.. వార్డు మెంబర్లు కూడా ప్రమాణస్వీకారం చేపట్టారు. గోపల్ దీన్నేలో పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో ఎంపీ ఓ సునీల్ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ ను మరియు ఉపసర్పంచ్. వార్డ్ మెంబర్లను ప్రమాణ స్వీకారం చేయించారు.కొత్త ఎర్రవల్లి మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో కొత్తగా ఎన్నికైన సర్పం చులు. ఉపసర్పంచులు.వార్డు మెంబర్లు సోమవారం ఆ గ్రామపంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేపట్టారు. కొండేరు ఎర్రవల్లి గ్రామాల సర్పంచుల పదవి ప్రమాణస్వీకారానికి అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా పాల్గొని వారిని సత్కరించి అభినందించారు. అందులో భాగంగా షేక్ పల్లి లో సర్పంచ్ గా వెంకట లక్ష్మమ్మ, ఎర్రవల్లిలో యు.అనిత, కొండేరులో కే.వీరన్న, జింకలపల్లిలో టీ.మద్దిలేటి, తిమ్మాపూర్‌లో ఎన్.కల్పన, బీచుపల్లి లో విజిత, పుటాన్ దొడ్డిలో చిన్న నారాయణ, ధర్మవరం వెంకటేశ్వరమ్మ, సాస నూలు రేణుక, వీరాపురం చిన్న సంజీవ నాయుడు, కోదండపురం రజిత, వల్లూరు రవి ప్రకాష్, బట్లదిన్నె దేవమ్మ, వేముల రాజు,ఆర్. గార్లపాడు తిమ్మారెడ్డి వారి ప్యానల్ లో గెలుపొందిన ఉపసర్పంచ్.వార్డ్ మెంబర్లు కూడా పదవి ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ ప్రమాణ స్వీకారాన్ని ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో కొనసా గింది.అదేవిధంగా మొదటి రోజుకొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లతో కలిసి ఉమ్మడి ఇటికాల మండలంలోని 29 పంచాయతీలలో మొదటి గ్రామపంచాయతీ సమావేశాన్ని పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

# వేడుకలా జరిగిన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాలు



సర్పంచ్ నరసింహులును సన్మానం చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా

**ఆత్మకూర్ డిసెంబర్22, ప్రభాతవార్త;** రాష్ట్రవ్యాప్తంగా గతవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిం చిన సర్పంచులు సోమవారం రోజు ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో కొలువుదీరారు. సర్పంచుల ప్రమాణ స్వీకా రోత్సవం ఉమ్మడి ఆత్మకూరు మండలంలో వేడుకలకున సాగింది. ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామంలో జరిగిన సర్పంచ్ నర్సింలు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్ర మానికి ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్య క్షులు నలగొండ శ్రీనివాసులు, మక్తల్ నియోజకవర్గం యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్, తదితరులు హాజరై ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సర్పంచులు ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై గ్రామాభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అండదండలతో గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే సర్పంచులను గుర్తించి గ్రామాలకు పెద్ద మొత్తంగా నిధులను విడుదల చేసే బాధ్యతను తాను తీసుకుంటానని ఈ విషయంలో రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ చేయూతనందిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాలి పంపు శ్రీనివాసులు, మణి వర్ధన్ రెడ్డి, దామోదర్, నాగేష్ ,మధుకుమార్ ,తదితరులతో పాటుగా పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా ఆత్మకూరు మండలంలోని మూల మల్ల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించిన సర్పంచ్, ఉపసర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆత్మకూరు మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాయత్రీ, రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొని సర్పంచులను ఘనంగా సన్మానించారు.

## వైశాఖపూర్ గ్రామానికి ప్రమాణ స్వీకారం రోజు బస్సును రప్పించిన సర్పంచ్



ప్రమాణ స్వీకారం రోజే గ్రామానికి బస్సును రప్పించిన సర్పంచ్ నికితనాయుడు




నూతన సర్పంచ్‌గా ఎన్నికైన నికితను సన్మానించిన ఎమ్మెల్యే మెగారెడ్డి

**పెబ్బేర్, డిసెంబరు 22 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామం లో నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా సర్పంచ్‌గా ఎన్నికైన నికిత నాయుడు గ్రామానికి బస్సు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విష యాన్ని వెంటనే వనపర్తి డిఎంతో మాట్లాడి గ్రామానికి ప్రమాణస్వీకారం రోజే బస్సు నడిపే ప్రయత్నం చేసింది. మొదటి రోజు గ్రామానికి బస్సు వచ్చి నందుకు బస్సుకు మామిడి తోరణాలతో ప్రత్యేకంగా పూజలు చేసి ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సమన్వ యంతో పని చేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తగా కొలువు తీరిన గ్రామ పాలక వర్గం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిశాయని గెలిచిన ఓడిన గ్రామంలో అందరు సమానమేనని పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి కొత్త పాలకవర్గం కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరూ గ్రామాభివృద్ధి కోసం పెద్ద జీతగాడిలా పనిచేసే అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. తెలం గాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి టీంలో విజయం సాధించిన తొలి సర్పంచులు మీరని ప్రభుత్వా నికి ఎక్కడ చెడ్డపేరు రాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. నెల రోజుల్లో గ్రామాలలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్క రించి గ్రామాలను అద్దంలో తీర్చిదిద్దాలని సర్పంచ్‌లకు ఎమ్మెల్యే పెబ్బేరు మండలం తోమాలపల్లి, శాఖాపురం, కంచిరావుపల్లి గ్రామా లలో నిర్వహించిన సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యుల, ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం కాగానే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

◆ ఎమ్మెల్యే నిధులతో కొత్త మోటార్ ప్రారంభం ◆ యంనోనిపల్లిలో అభివృద్ధికి తొలి అడుగు



ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు

**ధన్వాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలోని యంనోనిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఘన విజయం సాధిం చిన సర్పంచ్ బోయ నాగేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనం తరం గ్రామ ప్రజలకు ఎదురైన అత్యవసర తాగునీటి సమస్యకు వెంటనే పరిష్కారం చూపుతూ, ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన కొత్త మోటార్‌ను ప్రారంభించి నీటి సరఫరాను పునరుద్ధ రించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బోయ నాగేష్ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే గ్రామస్తుల కష్టాలను తీర్చగల గడం ఆనందంగా ఉంది. యంనోనిపల్లి అభివృద్ధే నా లక్ష్యం. ప్రజలకు ఎల్లప్పుడూ సేవలం దిస్తాను" అని భరోసా ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని ప్రకటించారు. గ్రామంలో ఉన్న మురుగు డ్రైన్లను మరుగు లేకుండా మెరుగుపరచడం, పాత లైట్ పోల్స్ పునరుద్ధరణతో పాటు కొత్త పోల్స్ ఏర్పాటు వంటి పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి నరహరి మాట్లాడుతూ యంనోనిపల్లి గ్రామంలో ప్రస్తుతం 19 ఇందిరమ్మ ఇండ్ల పనులు కొనసాగుతున్నాయని, ఇంకా ఇల్లు లేని ప్రతి నిరుపేదకు గృహం మంజూరు చేయించేందుకు కృషిచేస్తామని చెప్పారు. గ్రామ నడిబొడ్డున ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో కళ్యాణ మండపం నిర్మాణానికి పంచా యతీరాజ్ ఏఈ తరుణ్ ద్వారా ఇస్టిమేషన్ సిద్ధం చేసినట్లు, అలాగే ఐమాస్ట్ లైట్ ఏర్పాటు కూడా త్వరలోనే జరుగుతుందని వెల్లడిం చారు. ప్రమాణ స్వీకారంతోనే ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం ద్వారా, యంనోనిపల్లిలో కొత్త పాలనపై గ్రామస్తుల్లో విశ్వాసం మరింత బలపడింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎన్.సిద్ధప్ప, వార్డ్ మెంబర్లు టి నరేష్, అరుణమ్మ, మాండ్ల శ్రీ వాణి నరసింహ, కె.శిల్ప, ఎం.శేఖర్, బి .భానుశ్రీ, గ్రామస్తులు పెద్ద నర్సింలు, నవాబ్ మియా, మేకలి బాలప్ప, నక్క మూతి మల్లప్ప," బి తిమ్మయ్య, చైర్మన్ నర్సింలు, బి.రాజు, బి. రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

రాజాపూర్ సర్పంచ్ కావలి రామకృష్ణ



నూతన పాలకవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

**రాజాపూర్, డిసెంబరు22 ప్రభాతవార్త :** గ్రామ ప్రజల అందరి సహకారంతో రాజాపూర్ గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని రాజాపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ కావలి రామ కృష్ణ అన్నారు. రాజాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తనను అత్యధికమెజార్టీతో గెలిపించిన గ్రామస్తులకు రుణపడి ఉంటానని అన్నారు. అన్ని పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యుల సూచనలు సలహాలు తీసుకొని రాజాపూర్ గ్రామంలో గల సమస్య లను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ రామకృష్ణను, ఉప సర్పంచ్, వార్డుసభ్యులను వివిధపార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామయువకులు, గ్రామ పెద్దలుశాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు జబర్దస్త్ ఫేమ్ కొమురక్క కాసేపు గ్రామపంచాయతీ ఆవరణలో సందడి చేశారు. పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ రామ కృష్ణకు అతని మిత్రులువనపర్తి సురెందర్ సర్పంచ్ నేమ్ ప్లేట్‌ను అందజేశారు.రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ సర్పంచులను ఆయా పార్టీలకు చెందిన పలువురు నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## హాకీ విజేతలను సన్మానించిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ఈనెల 20, 21 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 హాకీ టోర్నమెంట్ బాలికల విభాగంలో మహబూబ్ నగర్ హాకీజట్టు మొదటి స్థానంసాధించింది.ఈ క్రమంలో సోమ వారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తన నివాసంలో క్రీడాకారులకు (బాలికలవిభాగం) శాలువాలతో సన్మానించి అభినం దించారు. జాతీయ స్థాయిలోను సత్తా చాటాలని ఎమ్మెల్యే విద్యా ర్థులకు సూచించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన సుమధుర,యామిని, శ్రీజ, భూమికలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కుమార్, మన్యం యాదవ్, అనిల్ కుమార్, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేద్దాం

**మద్దూరు, డిసెంబరు22 ప్రభాతవార్త:** బాల్య వివాహాల నియంత్ర ణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటరీ ఎం. కృష్ణ అన్నారు. మద్దూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నియంత్రణ, పర్యా వరణ న్యాయ విజ్ఞానంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వివాహానికి చట్టబద్ధమైన వయసు అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు అని తెలిపారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమై ఆరోగ్య, విద్య, భవిష్యత్‌పై ప్రతి కూల ప్రభావం చూపుతాయని చెప్పారు. బాల్య వివాహాలపై సమా చారం ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు తెలియజేయాలని సూచిం చారు.నారాయణపేటను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేం దుకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి ఒక దరఖాస్తు

**దేవరకద్ర,డిసెంబరు 22 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒక దరఖాస్తు అందిందని ఎంపీడీవో అధికారులు తెలిపారు. కౌకుంట్ల మండలంలో వెంకటేశ్వర రైస్‌మిల్ నుండి దుమ్ము, ధూళి రావడం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని నీలిరవి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను వారంలోపు అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రోనిపల్లిలో నూతన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకారం

**ధన్వాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలోని మంత్రోనిపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన బీజేపీ ప్రజాప్రతి నిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్‌గా బీజేపీ అభ్యర్థి ఎన్.రవికుమార్, ఉపసర్పంచ్‌గా ఎస్.ఆంజనేయులు,వార్డ్ మెంబ ర్లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షు లు సత్య యాదవ్, పార్టీ నాయకులు ఉదయ్, భాను, జిల్లా ఉపాధ్యక్షులు మల్లప్ప, ప్రవీణ్ రెడ్డి, రవి, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్యతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎండుమిర్చిని ఎత్తుకెళ్లిన దొంగలు

**అయిజ డిసెంబర్22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని దేవ బండ గ్రామ శివారులో తప్పెట్ల ముర్సు గ్రామానికి చెందిన చింతలకుంట నర్సింలు, పరమేశ రైతులకు సంబంధించి వారి వ్యవసాయ పొలంలో ఏర్పాటు చేసుకున్న కళ్ళంలో బ్యాడిగి ఎండుమిర్చిని సోమవారం తెల్లవారుజామున సమయంలో గుర్తుతెలియని వ్యక్తు లు దొంగలించారు. ఈ మిర్చి అందాజా నాలుగు క్వింటాలు ఉంటుందని దీని విలువ 1,20,000 అని రైతులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి వెళ్లి వారు పరిశీలించారు.

## మహిళల భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

**మల్దకల్ డిసెంబర్22, ప్రభాతవార్త;** జోగులాంబ గద్వాల్ జిల్లాలో బాలికల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపిఎస్.,ఆదేశాల మేరకు గద్వాల్ షీ టీమ్ అవగా హన కార్యక్రమాలను ముమ్మరం చేశారు.ఈ క్రమంలో మల్దకల్ లో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్, మహి ళలపై వేధింపులు, పబ్లిక్ ప్రదేశాలలో ఎదురయ్యే ప్రమాదాలు, వాటిని ఎలా గుర్తించాలి,వాటినుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, స్కూళ్లు, కళాశాలలు వంటి జనసంచార ప్రాంతాల్లో మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించడంలో షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.వేధింపులకుగురయ్యే సందర్భంలో విద్యా ర్థులు ఎటువంటి సంకోచం లేకుండా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఇట్టివిధముగా కాల్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచు తాము అని తెలిపారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకున్నట్లు షీ టీమ్ తెలి పింది.జిల్లా పోలీస్ శాఖ బాలికలు, మహిళల భద్రత, గౌరవ పరి రక్షణనుఅత్యంత ప్రాధాన్యంగాతీసుకుంటోందని,ఇటువంటి అవగా హన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్న ట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో షీటీం ఎస్సై ఎం. తేజస్విని,కానిస్టేబుల్ శేషన్న, వుమెన్ కానిస్టేబుల్ లోకేశ్వరి, కాలేజీ ప్రిన్సిపాల్ కృష్ణ, ఇతర అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం

**శ్రీరంగాపూర్, డిసెంబరు22 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండలం లోని అన్ని గ్రామాలలో సోమవారం రోజు అన్ని గ్రామ పంచా యతీల యందు నూతనంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయతీ సర్పం చులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. గ్రామ సర్పంచులు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రకాలుగా అందరి సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని గ్రామ అభివృద్ధిలో అందరూ కూడా సహకరించాలని చెప్పడం జరిగింది.గ్రామంలో ఉన్న అన్ని సమస్య లను పరిష్కరించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని, ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తామని పేర్కొనడం జరిగింది. గ్రామ ప్రజలం దరూ తమపై ఎంతో ప్రేమ అభిమానాలు చూపించి గెలిపించి నందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు

**పెద్దమందడి, డిసెంబరు22 ప్రభాతవార్త:** పెద్దమందడి కేంద్రంతో పాటు మండలంలో సోమవారం కొత్త పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరాయి. ఆయా పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల నుంచి గెలుపొందినసర్పంచులుపదవీ బాధ్యతలుస్వీకరించారు. మండలం లోని 23 గ్రామ పంచాయతీలు ఉండగా, నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు ప్రమా ణం స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మాపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండగాఉంటామని అన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరవేస్తామనిఅన్నారు. అనంతరం పదవి బాధ్యతలు స్వీకరించారు.

## కొలువుదీరిన కురుమిద్ద పాలక వర్గం

● సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పులుగూర్ల కృష్ణారెడ్డి



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గం

**కల్వకుర్తి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నమూనాలో కల్వకుర్తి మండలం కురుమిద్ద గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారాలు సోమవారం నాడు జరిగాయి. కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచి పులగూర్ల కృష్ణారెడ్డి మాట్లడుతూ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని, గ్రామ అభివృద్ధికొరకు అందరి సహకారం తీసుకొని తగిన గ్రామ సమస్యలు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ఉప సర్పంచి కొప్పు నాగరాజు, వార్డు సభ్యులు గంగపురం శివకుమార్, చందమాల మంజుల, బడ్క సూర్యనారాయణ, బీస బాలరాజు, కాలె పర్వతమ్మ, చిలివేరి బాలరాజు, అందుగుల ప్రియాంక వీరితో విలేజ్ సెక్రటరీ రాజ్యాంగపరంగా ప్రమాణస్వీకారం చేయించినారు. ఈ కార్యక్రమానికి కురుమిద్ద గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కాంగ్రెస్ సర్పంచులను సన్మానించిన నాయకులు



కాంగ్రెస్ సర్పంచ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

**నవాబుపేట, డిసెంబరు 22 ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాలలో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులను మండల నాయకులతో పాటు మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి, పర్వతాపూర్ ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, పాశం రామస్వామి పలువురు కాంగ్రెస్ నేతలు, నూతన సర్పంచులను ఉప సర్పంచ్‌లను సోమవారం సన్మానించడం జరిగింది. గురుకుంట సర్పంచ్ రవీందర్ రెడ్డి, పోమాల్ సర్పంచ్ నరేష్ దంపతులను, కామారం సర్పంచ్ వెంకటేశు, ఇప్పటూరు సర్పంచ్ రవికిరణ్, కారూర్ సర్పంచ్ శంకర్‌లను సన్మానించడం జరిగింది.

## క్రీడలతో ఆత్మవిశ్వాసం.. క్రమశిక్షణ

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్**



మాట్లాడుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్

**వనపర్తి రూరల్, డిసెంబరు22 ప్రభాతవార్త:** ఆటలు విద్యార్థులలో ఆత్మ విశ్వాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఐజేయు కార్యదర్శి మధుగౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని గోపాల్‌పేట రోడ్ లో ఉన్న సెయింట్ థామస్ పాఠశాలలో ఛాంపియన్షిప్ వాలీబాల్ పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. క్రీడల వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను, శారీరక దృఢత్వాన్ని కలగజేస్తాయని చెప్పారు. ప్రధానంగా వాలీబాల్ క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. వనపర్తి విద్యతో పాటు క్రీడలకు ఎంతో ప్రసిద్ధి చెందిందని ఇక్కడి క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించిన సందర్భాలు ఉన్నాయని వివరించారు. విద్యార్థులు చదువును కొనసాగిస్తూ ఉన్నతంగా రాణించాలని దీనికి తోడు క్రీడల వల్ల మంచి ఆరోగ్యంతో పాటు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు ఆస్కారం కల్పిస్తాయని అన్నారు. మొత్తం 15 జట్లు ఈ పోటీల్లో పాల్గొనగా నిర్వాహకులు పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, పలువురు పీఈటీలు ఉమాశంకర్, శేఖర్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాధవరావు, నాయకులు రవికాంత్ పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని మమ్ము చేయకూడదు



**బిజినేపల్లి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలంటే, మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్య, ఆరోగ్యం, ఉపాధికల్పన, పరిశుభ్రత, స్థానిక ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలి అని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సూచిం చారు. బిజినేపల్లి, మంగనూరు, లట్టుపల్లి గ్రామాల్లో నూతన సర్పంచుల పాలకవర్గాన్ని సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలభాగస్వామ్యంతో రాజకీయాలకు అతీతంగా, అందరి సంక్షేమం కోసం కృషి చేయాలని ప్రజా ప్రతినిధులకు పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా, గ్రామస్తులందరినీ కలుపుకొని పోయి అభివృద్ధి కోసం కృషి చేయాలి అన్నారు. మహాత్మా గాంధీ ఆదర్శ గ్రామ నిర్మాణం నుండి నేటి ఆధునిక అభివృద్ధి లక్ష్యాల వరకు, గ్రామాల పురోగతి దేశ ప్రగతికి మూలస్తంభం అని వివరించారు.

## కొలువుదీరిన కొత్త సర్పంచులు

**గద్వాల, డిసెంబర్22, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన సర్పంచులు సోమవారం ఆయా గ్రామాలలో ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లాలోని ఆయా గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సమక్షంలో కొత్తగా ఎన్నుకోబడిన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. గద్వాల మండలంలోని బీరెల్లి, గుంటుపల్లి, చేనుగునిపల్లిలతో పాటు మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో తదితర గ్రామాలలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన గ్రామ పాలకులు అందరూ పదవి కాలం ఉన్నంత వరకు ద్వేశాలకు, పంతాలకు పోకుండా గెలిచిన గ్రామ పాలకులు గ్రామంలోని అందరినీ కలుపుకుని అభివృద్ధికి పాటుబడాలని పదవి స్వీకారోత్సవంలో పలువురు ప్రసంగించారు. బీరెల్లి గ్రామ సర్పంచ్ గా గౌనీ కవితా రాధాకృష్ణరెడ్డి, గుంటుపల్లి గ్రామ సర్పంచ్‌గా శివకుమార్, చేనుగోనిపల్లి గ్రామ సర్పంచ్ గా భాస్కర్, మల్దకల్ మండలం బిజ్వారం గ్రామ సర్పంచ్ గా వై. శైలజ రెడ్డి లు ప్రమాణ స్వీకారం చేయగా పలువురు గ్రామ పెద్దలు, అభిమానులు సన్మానం చేసి అభినందించారు.



ప్రమాణ స్వీకారం చేసిన గుంటుపల్లి గ్రామ సర్పంచ్



కొత్తగా కొలువుతీరిన బీరెల్లి గ్రామ పంచాయతీ పాలకులు



ప్రమాణ స్వీకారం చేస్తున్న చేనుగోనిపల్లి గ్రామ పంచాయతీ పాలకులు



ప్రమాణ స్వీకారం చేస్తున్న బిజ్వారం గ్రామ పంచాయతీలు పాలకులు

# ఆఫీసర్ల పాలనకు తెర

# సర్పంచుల పాలన షురూ

● అట్టహాసంగా గ్రామాల్లో ప్రమాణ స్వీకారోత్సవాలు



ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుమెంబర్లు

**నవాబుపేట, డిసెంబరు 22 ప్రభాతవార్త:** గ్రామాల్లో అధికారుల పాలన నేటితో స్థిరపడింది. కొత్త సర్పంచులు ఉప సర్పంచులు, కొత్త పాలకవర్గాలు నేడు కొలువు తీరాయి. రాష్ట్రంలో 22 నెలల సుదీర్ఘ ప్రత్యేక అధికారుల పాలనకు తెరపడనుంది. ఇటీవల ఎన్నికైన సర్పంచ్‌ల చేత సోమవారం ఉదయం అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. నవాబుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. మండల అధికారులు తహసిల్దార్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరేష్ సమక్షంలో నూతన సర్పంచ్ గీతారాణి, ఉప సర్పంచ్ హజార్ అలీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా సర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రమాణం చేయడానికి ప్రతిజ్ఞను పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో రూపొందించింది. మండలంలోని ఆయా గ్రామాలకు నియమించిన స్పెషల్ ఆఫీసర్లు చదివించి ప్రమాణ స్వీకారం చేయించారు. నవాబుపేట సర్పంచ్‌గా గీతారాణి, ఎనుమనుగండ్ల రంజిత్ కుమార్ గౌడ్, రుద్రారం రవీందర్, కూచూరు పిట్టల సుమతమ్మ, కారూర్ ఎర్రోళ్ల శంకర్, ఇప్పటూరు రవికిరణ్, కాకర్లపాడు బాలయ్య, మెట్టుగడ్డ తండా లక్ష్మణ్, పల్లె గడ్డ పి.బాలరాజు, కొల్లగుట్ట తండా కమలమ్మ, రాంసింగ్ తాండ జ్యోతి, హనుమసానిపల్లి భీమయ్య, వెంకటేశ్వర తండా లింగయ్య నాయక్, కేశవరావుపల్లి వెంకటయ్య, బట్టోని పల్లి తండా స్వాతి, దొడ్డిపల్లి సువర్ణ, కిషన్ గూడ లౌడియా లచ్చి, దయ పంతులపల్లి కోస్గి కమలమ్మ, తిమ్మాయిపల్లి రాములు, పొట్టోని పల్లి తండా సంగీత, మల్లారెడ్డిపల్లి తోటరాములు, కాకరజాల తాండ సంతోష్ నాయక్, ఊరంచుతాండ రత్నమ్మ, అమ్మాపూర్ రవళి, చౌడూరు కె. సునీత, గురుకుంట రవీందర్ రెడ్డి, హజిలాపూర్ గొల్ల లక్ష్మమ్మ, కాకర్జాల రాజు, కారుకొండ సంతోషి, కొల్లూరు సేవియా నాయక్, లింగంపల్లి ఎర్రోళ్ల యాదగిరి, పోమల్ కవిత, కామారం వెంకటేష్, తీగలపల్లి లక్ష్మమ్మ, లోకిరేవు అనసూయలు మండల వ్యాప్తంగా ప్రమాణ స్వీకారాలు అట్టహాసంగా జరిగాయి.

## బలీదుపల్లి నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

**అడ్డకుల, డిసెంబరు 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బలీదుపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీఓ విజయ్ కుమార్, పంచాయతి సెక్రటరీ కళ్యాణి హాజరై నూతన పాలక వర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కోట్ల కరుణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎర్రజమని రాధా శివ, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకమండలి గ్రామ సర్పంచ్ గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని గ్రామానికి అన్ని రంగాలలో అభివృద్ధి చేసి గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. గ్రామంలో సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటరామిరెడ్డి, మన్నెపు రెడ్డి, దేవరాజ్ యాదవ్, ఆంజనేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ వేదికగా అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జనంపల్లి అనిరుధ్ రెడ్డి, గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొని టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మహ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ ఈ వేదికను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ద్వారా యువ క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపర్చుకోవాలని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మంచి ఆలోచనతో ప్రారంభించిన కార్యక్రమాలు ఎప్పుడూ మంచి ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి ఈ టోర్నమెంట్ గొప్ప అవకాశమని, తాను కూడా క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ అధ్యక్షులు శివసేన రెడ్డి, హెచ్‌సీఏ, డీసీఏ ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రులు వివేక్ వెంకటస్వామి, శ్రీహరి, పొన్నం, అజారుద్దీన్, జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం

# విద్యా ప్రదాత యెన్నం

- విద్యా రంగంలో కొత్త మైలురాయి
- మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంస
- యెన్నం తండ్రి జ్ఞాపకార్థం సొంత నిధులతో డిటిటల్ లెర్నింగ్ సెంటర్ ప్రారంభం
- హాజరైన మంత్రులు శ్రీహరి, అజారుద్దీన్, గడ్డ వివేక్






డిజిటల్ లెర్నింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్22, ప్రభాతవార్త:** సమాజ అభివృద్ధికి విద్యే మూలాధారం అని మరోసారి రుజువు చేస్తూ, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యా ప్రదాతగా నిలుస్తున్నారని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ ప్రాంగణంలో, ఎమ్మెల్యే తన తండ్రి స్వర్గీయ యెన్నం జానకి రామిరెడ్డి జ్ఞాపకార్థంగా, తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన డిజిటల్ లర్నింగ్ సెంటర్‌ను రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి , గడ్డం వివేక్ వెంకటస్వామి, మహ్మద్ అజారుద్దీన్‌తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఉన్నత విద్యను అభ్యసించిన వ్యక్తి మాత్రమే కాకుండా, ఆ విద్య విలువలను సామాజిక బాధ్యతగా మలచిన నాయకుడు. తన నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు కూడా ప్రైవేట్ విద్యార్థులకు సమానంగా ఆధునిక అవకాశాలు పొందాలనే సంకల్పంతో ఈ డిజిటల్ లర్నింగ్‌సెంటర్‌ను ఏర్పాటు చేయడం ప్రశంసనీయం” అనిఅన్నారు. స్వర్గీయ ( యెన్నం జానకి రామిరెడ్డి విద్య, విలువలు, సేవాభావానికి ప్రతీకగా నిలిచారని గుర్తుచేస్తూ, వారి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రం వందలాది బాలికల జీవితాల్లో జ్ఞానవెలుగులు నింపుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమానికిగాను ఎమ్మెల్యేను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి ఖాళీలను భర్తీ చేసిందని తెలిపారు. కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, డిజిటల్ టెక్నాలజీ, కంప్యూటర్ నైపుణ్యాలు, ఆన్‌లైన్ లెర్నింగ్ వంటి అంశాల్లో విద్యార్థులు నైపుణ్యం సాధించాలని సూచించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు తమను తాము తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రిగారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తనలక్ష్యమని, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల బాలికలకు నాణ్యమైన విద్య, ఆధునిక సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో ఈ డిజిటల్ లర్నింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యా రంగానికి మరింత తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ గోనెల శ్రీనివాసులు, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొలువుదీరిన నూతన ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు



లింగాల మేజర్ గ్రామ పంచాయతీలో నూతన సర్పంచ్ ఈశ్వరమ్మ బుడ్డయ్య

**లింగాల, డిసెంబరు22 ప్రభాతవార్త:** ఈ నెల 17 న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికైన నూతన సర్పంచులు సోమవారం లింగాల మండ లంలోని లింగాల మేజర్ గ్రామ పంచాయతీలో ఎన్నికైన ఈశ్వరమ్మ బుడ్డయ్య, అంబట్ పల్లి గ్రామ పంచాయతీలో నూతన ఎన్నికైన సర్పంచ్ జంబు ల శ్రీవాణి హనుమంత్‌రెడ్డి, అప్పాయిపల్లి గ్రామ పంచాయతీలో విజయ్ కృష్ణ, కొత్తకుంటపల్లిలో మంద జ్ఞానేశ్వర్ రెడ్డి, శాయిన్ పేటలో మంజుల, ధారారంలో లావుడ్య శ్రీనివాసులు, రాయవరంలో పబ్బతి శ్రీను యాదవ్, క్యాంపు రాయవరంలో నరేష్, రాంపూర్ లో శివశంకర్, వల్లభాపూర్ లో సుమతి, బాకారంలో విష్ణు, సూరపూర్‌లో ఆంగోతు శేఖర్ ఆవసలికుంటలో మంగమ్మ, జీల్గుపల్లిలో రవీందర్ నాయక్, తదితర గ్రామాల్లో నూతన ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులను ఆయా గ్రామాల గ్రామ ప్రత్యేక అధికారులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పలువురు నూతన సర్పంచులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, బాలాజీ, ఇందిరమ్మ, రాజాలు, శివ, ముక్తార్, తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన పాలక వర్గం



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గం

**కృష్ణ, డిసెంబరు22 ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నమూనాలో కృష్ణ మండలంలో సర్పంచుల ప్రమాణ స్వీకారాలు జరిగాయి. కొత్త సర్పంచులకు ప్రత్యేక అధికారులు బాధ్యతలు అప్పగించారు. గుడేబల్లూరు పంచాయతీ సెక్రెటరీరాఘవేంద్ర ఆధ్వర్యంలోఎంపీడీవో విజయలక్ష్మి చేతుల మీదుగా గుడేబల్లూరు గ్రామ సర్పంచ్‌గా గజ్జి శాంతమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. వారితో పాటు ఉప సర్పంచ్‌గా రిక్కిం తాయప్ప, వార్డు మెంబర్‌లుగా కొంకల్ ఆంజనేయులు 4వ వార్డు, జక్ళ తిప్పయ్య 9 వ వార్డు, గుబయ్యోల్ల మహేష్ 11వ వార్డు, కొంకల్ రవీంద్ర 3వ వార్డు, పర్మిల1వ వార్డు, కోరిమేని నాగమ్మ 6వ వార్డు, యర్మల్ మాదేవి 14వ వార్డు, గడ్డమీద మాదేవి 10వ వార్డు, మద్దుర్ వెంకటేష్ 8వ వార్డు, వెంకట్రాయ్ గౌడ్ 2వ వార్డు, బొబ్బ మహేష్ చౌదరి 12వ వార్డు, చెవిటొళ్ళ రాధిక 13వ వార్డు, కావలి తాయమ్మ 7వవార్డు మెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం గెలిచిన అభ్యర్థులను ఎంపీడీవో విజయలక్ష్మి, గ్రామ సెక్రెటరీ రాఘవేంద్ర సన్మానించారు. నూతనంగా ఏర్పడిన గ్రామ పాలకవర్గం ఊరుని అభివృద్ధి చేయడంలో మేమంతా కీలక భాగస్వాములం అవుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## సీఎం స్థాయిలో ఉండి అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో నాడు తెలంగాణ రాష్ట్ర సాగునీటి సంఘానికి ప్రిన్సిపల్ సెక్రెటరీగా వ్యవహరించిన ఆదిత్య నాథ్ ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణ ప్రాంతం నుండి ఎస్ కే జోషి తదితరులు చేసిన సంతకాలకు ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ని బాధ్యునిగా పేర్కొనడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణ నీటిని యదేచ్ఛగా దోపిడీకి గురి చేస్తున్నప్పటికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రంనోరు మెదపకుండా దద్దమ్మలుగా వ్యవహరిస్తున్నారని వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాను సస్యశ్యామలం చేసేకార్యక్రమంలో భాగంగానే కేఆర్ఎంబి ఆదేశాల మేరకు పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టి దాదాపు 70 పనులు పూర్తి చేసిన నాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుని ప్రస్తుతంముఖ్యమంత్రి విమర్శించడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రజలకు వాస్తవాలు చెప్పాలని ఉద్దేశంతోనే టీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలలో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేసి ప్రజలకువాస్తవాలను తెలిపేందుకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం మక్తల్ మాజీ శాసనసభ్యులు వెంకటేశ్వర్‌రెడ్డి, దేవరకద్ర మాది శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ రాష్ట్రానికి చెందిన మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావులో ఉమ్మడి మహబూబ్నగర్ పై అవగాహన లేకుండా సాగునీటి విషయాలపై మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, ఆత్మకూరుమండలం టిఆర్ఎస్ నాయకులు బంగారు శ్రీనివాసులు, ఆత్మకూరు మాజీ మున్సిపల్ చైర్మన్ గాయత్రి, రవికుమార్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు జానకిరాములు మండల రామకృష్ణ, కొత్తబోయే శేఖర్, గడ్డమీది శ్రీనివాసులు, అధికారులతో పాటుగా పలు వురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగు లక్ష్యం సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

సంవత్సరంలో నాటిన మొక్కల నుండి ఆయిల్ పామ్ గెలల దిగుబడి మొదలైయింది. ఆయిల్ పామ్ మొక్కలు నాలుగో సంవత్సరం నుండి గెలలువేయడం మొదలుపేడతయి. ఏడవ సంవత్సరం నంచి దిగుబడులు స్థిరీకరింపబడి, తదుపరి 30 సంవత్సరాల వరకు గెలలు వస్తూ ఉంటాయి. 15 రోజులకు ఒకసారి గెల కటింగ్ అవుతుంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 482 ఎకరాలలో, 86మంది రైతుల క్షేత్రంలలో, 829 టన్నుల వరకుఆయిల్ ఫామ్‌గెలలన, కోసి, ఫ్యాక్టరికి తరలించడం జరుగుతున్నది. ఎకరాకు 10 నుంచి 12 టన్నుల వరకుదిగుబడి వస్తుంది. అనగా రూపాయలు 1,20,000 వరకు ఎకరాకు ఆదాయం వస్తుంది. అందులో 50,000 ఖర్చులు పోయిన మిగిలిన 90,000 వరకు నికర లాభం మిగులుతుంది. వ్యవసాయ శాఖా సిబ్బందివరి రైతులతో, సహకార శాఖకు చెందిన ఉద్యోగస్తులు ప్రాథమిక పరపతి సంఘ సభ్యులతో ఆయిల్ పామ్ తోటలు పెట్టించి, జిల్లా లక్ష్యమైన 1500 ఎకరాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ విధంగా గుర్తించ బడిన రైతులతో ఉద్యాన శాఖ అధికారులు దరఖాస్తులు తీసుకొని, ప్రీ యూనిక్యూ ఆయిల్ పామ్ కంపెనీ ద్వారా మొక్కల సరఫరా మరియు డ్రిప్ కంపెనీల ద్వారా నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి కే. వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి కృష్ణ, క్షేత్ర సిబ్బందితో బాలరాజు, ఏరియా మేనేజర్, ప్రీ యూనిక్యూ ఆయిల్ పామ్ కంపెనీ, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్చర్లలో భద్రతా అవగాహన వర్క్‌షాప్ నిర్వహణ

**జడ్చర్ల, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** “కంప్లయెన్స్‌కు మించి భద్రత – ఇటీవల జరిగిన ప్రమాదాల నుంచి పాఠాలు” అనే అంశంపై ఒక అర్ధదిన భద్రతా శిక్షణ అవగాహన వర్క్‌షాప్‌ను తెలంగాణ రాష్ట్ర ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జడ్చర్లలోని నిమ్స్ యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాసు మాట్లాడుతూ పరిశ్రమలు చట్టపరమైన నిబంధనలకే పరిమితం కాకుండా ముందస్తు భద్రతా వ్యవస్థలను అమలు చేయాలని సూచించారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జంగయ్య ఇటీవల పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల నుంచి పాఠాలు నేర్చుకుని అన్ని స్థాయిల్లో భద్రతా సంస్కృతిని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ పరిశ్రమల భద్రతా నిపుణులు, ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశ్నోత్తరాలు మరియు ఉత్తమ భద్రతా విధానాలపై చర్చతో ముగిసింది.

## ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వెల్కిచర్ల సర్పంచి జమాల్‌పూర్ రమేష్

**భూత్పూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలంలోని వెల్కిచర్ల గ్రామపంచాయతీకి సర్పంచిగా నూతనంగా ఎన్నికైన జమాల్ పూర్ రమేష్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాంరెడ్డి ప్రోద్బలంతో ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) సమక్షంలో సోమ వారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచి రమేష్‌కు ఎమ్మెల్యే జీఎంఆర్ కాంగ్రెస్ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డితో పాటు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు


**వడ్డేపల్లి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** రాజోలి మండలం జోగులాంబ గద్వాలజిల్లా పచ్చర్ల గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. మమ్మల్ని ఎంపిక చేసిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

## పెదపల్లిలో వీధిలైట్లు ఏర్పాటు

**మల్దకల్ డిసెంబర్ 22, ప్రభాతవార్త;** గత కొన్ని నెలల నుండి వీధి లైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడ్డారు. సర్పంచ్ ప్రమాణం స్వీకారం రోజునే వీధి లైట్లు సర్పంచ్, ఉప సర్పంచ్. వార్డు సభ్యలు, గ్రామ పెద్దలు, అందరు కలిసి ప్రతి వార్డు వార్డుకు ఏర్పాటు చేయడం జరిగింది. పెద్దపల్లి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

- జోడెద్దుల్లా కలిసిమెలిసి ముందుకు సాగుతాం..
- పాపగల్ సర్పంచ్ కుర్మయ్య, డిప్యూటీ సర్పంచ్ జలీల్ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం అనంతరం మాట్లాడుతున్న సర్పంచ్, ఉప సర్పంచ్ కురుమయ్య, జలీల్

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** పాపగల్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ఎలాంటి వివాదాలకు, బేషాజాలకు తావు లేకుండా ముందుకు సాగుతామని తాడూరు మండలం పాపగల్ గ్రామ సర్పంచ్ కురుమయ్య, డిప్యూటీ సర్పంచ్ షేక్‌జలీల్ తెలిపారు. సోమవారం గ్రామంలో వారు ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామంలోని సమస్యలు ఇక్కడి పరిస్థితులపై తమకు పూర్తి అవగాహన ఉందని, మాపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి బాటలో పయనించేలా చేస్తామని తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవంలో గ్రామస్తులు అనిల్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గ్రామ యువకులు నవీన్ రెడ్డి, అఖిల్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గుర్రాల శ్రీశైలం, గణేష్, మల్లేష్, రాము, పుణేష్, శంకర్, మహేష్, సంతోష్ , ఆంజనేయులు నసీర్ పాల్గొన్నారు.